క్లుప్తంగా

మెనూ పక్కాగా అమలు

చింతపల్లి: ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల మెనూ పక్కాగా అమలు చేయాలని ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో ఆమె శనివారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

చట్టాలపై అవగాహన అవసరం


సర్పంచ్‌లు, ఎంపీటీసీలను సన్మానిస్తున్న దృశ్యం

హుకుంపేట: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు శనివారం చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని గిరి జాగృతి సంస్థ నిర్వహించింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ఎం.సింహాచలం మాట్లాడుతూ పీసా చట్టం, హక్కులు, విధులు, బాధ్యతలపై ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈవోపీఆర్డీ అశోక్ పాల్గొన్నారు.

పార్టీ మరింత బలోపేతానికి కృషి


జిల్లా కమిటీ ప్రతినిధులను సన్మానిస్తున్న సర్పంచ్‌లు, నాయకులు

హుకుంపేట: అడ్డుమండలోని గ్రామ సచివాలయ కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గెమ్మెలి కొండబాబులను సర్పంచ్ గుమ్మా శ్యామ్‌సుందర్ తదితరులు ఘనంగా సన్మానించారు. సన్మానగ్రహీతలు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ మరింత బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలని కోరారు. కల్చరల్ విభాగ జిల్లా అధ్యక్షుడు దిలీప్‌కుమార్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, సర్పంచ్ ఈశ్వరమ్మ, నాయకులు సదాశివరాజు, సింహాచలం, చిన్నబ్బి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ జాబ్‌కార్డులు


సామాజిక ప్రజావేదికలో మాట్లాడుతున్న అధికారి

అనంతగిరి: మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ఎంపీపీ శెట్టి నీలవేణి ఆధ్వర్యంలో సామాజిక ప్రజావేదిక శనివారం నిర్వహించారు. ప్రొసిడింగ్ అధికారిగా ఆర్‌అండ్‌బీ డీఈఈ శ్యాంసన్, అంబుడ్స్‌మన్(విచారణాధికారిగా) దొరబాబు, జిల్లా విజిలెన్స్ అధికారి నిర్మలదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ అర్హులందరికీ జాబ్‌కార్డులు మంజూరుచేసి, పనిదినాలను కల్పించాలన్నారు. సిబ్బంది ప్రభుత్వ లక్ష్యంతో పనిచేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో 2022-23 సంవత్సరానికి సంబంధించి ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఐటీడీఏ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల్లో సుమారు రూ.40 కోట్లతో చేపట్టిన పనులపై సిబ్బంది తనిఖీలు చేశారు. అనంతరం ప్రజావేదికలో వివరాలను వెల్లడించారు. ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వేణుగోపాలరావు, సోషల్ ఆడిట్ ఎస్‌ఆర్పీ కనకరావు, ఏపీడీలు గిరిబాబు, పవన్, ఎంపీడీవో కుమార్, ఏపీవో అర్జున్ పాల్గొన్నారు.

ముగిసిన నవరాత్రి దీక్షలు

మాడుగుల రూరల్: కె.జె.పురం జంక్షన్‌లో సంతోషిమాత అమ్మవారి నవరాత్రి దీక్షలు శనివారంతో ముగిశాయి. శ్రావణమాసం పురస్కరించుకుని గత నెల 25న పలువురు భక్తులు అమ్మవారి మాలధారణ చేశారు. తొమ్మిది రోజుల పాటు నియమ నిష్ఠలతో అమ్మవారిని పూజించారు. చివరి రోజు ఉదయం ఇరుముడులు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో హోమం నిర్వహించి అమ్మవారికి ఇరుముడులు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


అరకులోయలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఉషారాణి, నేతలు


అరకు ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న గంగాధర్‌స్వామి, నాయకులు


చిలకలగెడ్డలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపీటీసీ మితుల, సర్పంచ్ అప్పారావు


ముంచంగిపుట్టులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సీతమ్మ, నాయకులు


దుంబ్రిగుడలో వైఎస్సార్ చిత్రపటం నివాళులర్పిస్తున్న నాయకులు

రాజన్నకు ఘన నివాళి

- ఘనంగా వైఎస్సార్ వర్ధంతి
- వాడవాడలా సేవా కార్యక్రమాలు
- తరలివచ్చిన అభిమానులు

సాక్షి, పాడేరు: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన మహానేత వైఎస్సార్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. పేదలకు దుస్తులు అందజేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి మహానేత వైఎస్సార్ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పోడు భూములకు పట్టాలు తదితర పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అభివర్ణించారు. సాగునీటి ప్రాజెక్టులను అందుబాటులో తీసుకొచ్చి అపరథ భగీరథుడిగా అన్నదాత గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. తండ్రి ఆశయ సాధనకు ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తూ సువర్ణపాలన అందిస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అరకులోయ రూరల్: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఉషారాణి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర్‌స్వామి, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనివర్గల ప్రజలకు ఆదర్శమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగధార్‌స్వామి తెలిపారు, మండల కేంద్రంలో ఎంపీపీ ఉషారాణి, మండల పార్టీ అధ్యక్షుడు గాసి, ఏఎంసీ చైర్మన్ కిల్లో రాజారమేష్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడ రమేష్, సర్పంచ్‌లు రాధిక, బుటికి, కో-ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, కన్వీనర్ సంపత్‌కుమార్, నాయకులు చిన్నారావు, భాస్కరరావు, భీమరాజు, విజయకుమార్, సాంబ, యాసిన్, లక్ష్మణ్, రాధ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్, సర్పంచ్‌లు అప్పారావు, కో-ఆప్షన్ సభ్యుడు మదీనా, ఎంపీటీసీ మితుల, మార్కెట్ యార్డు డైరెక్టర్ సూర్యనారాయణ, నాయకులు స్వామి, మధుసూదన్, శంకరరావు, గంగులు, లక్ష్మణ్, గంగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మురళీ, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, వెంకటరావు, రామ్మూర్తి, లచ్చన్న, వైస్ సర్పంచ్ జగ్గునాయుడు, వైస్ ఎంపీపీ ఆనందరావు, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, నాయకులు సింహాచలం, కృష్ణారావు, గణపతి, చిరంజీవి, శ్రీరాములు, బబిత తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జగబందు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, ఏఎంపీ డైరెక్టర్ రాందాసు, సర్పంచ్‌లు నరసింగరావు, పార్తిమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, నాయకులు మత్స్యలింగం, రామ్మూర్తి, గాసిరావు, సన్యాసిరావు, దాసు, పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, కల్చరల్ విభాగ అధ్యక్షుడు దిలీప్‌కుమార్, వ్యవసాయ మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మండల పార్టీ గౌరవ అధ్యక్షుడు చినసత్యం, సర్పంచ్ వెంకటపూర్ణిమ, శ్యామ్‌సుందర్, సత్యవతి, నాయకులు రవిప్రసాద్, కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రవి, వైస్ ఎంపీపీ శారద, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత, ఎంపీటీసీ సభ్యులు జయలక్ష్మి,దారలక్ష్మి, సర్పంచ్‌లు గోపాల్, లలిత, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గణబాబు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు విజయకుమారి, సన్యాసిదొర, చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, కన్వీనర్ కళ్యాణం, నాయకులు వెంకటగంగరాజు, చిన్నబాబు, ఆచారి, వెంకటరమణ, అంద్రయ్య, వలసయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ బోయిన కుమారి, వైస్‌ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీలు నాగమణి, కో-ఆప్షన్ సభ్యుడు దావవవవవవూద్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ బడుగు రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, జిల్లా పార్టీ కార్యదర్శి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ నూకాలు, ఎంపీటీసీ సభ్యులు మల్లేశ్వరి , నూకరత్నం, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, కన్వీనర్ సుధాకర్, సర్పంచ్‌లు సోమన్నదొర, శ్రీను, చిన్నారావు, సత్యవతి, త్రినాథ్‌పడాల్, పెంటమ్మ, వైస్ సర్పంచ్ భవాని, జెడ్పీటీసీ నూకరాజు, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాజులమ్మ, ట్రైకార్ డైరెక్టర్ సరస్వతి, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, ఏఎంసీ డైరెక్టర్ కమలమ్మ, నాయకులు రాజు, శేఖర్, తాతారావు, ఆనంద్,నాగరాజు, గణపతి, హనుమంతు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో కన్వీనర్లు రామన్నదొర, రామకృష్ణ దొర, వైస్ ఎంపీపీ బాలకృష్ణ, సర్పంచ్ బొజ్జయ్య , అన్నవరం దేవస్థానం కమిటీ సభ్యురాలు కారుకోడి పూజ, రూతూ, కాంతం, వైస్ ఎంపీపీ కుమారి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరుపేటలో జరిగిన కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, మురళీకృష్ణ, కృష్ణబాబు, లక్ష్మణ్, శివరామకృష్ణ, శ్రీను, రమేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎస్టీ కమీషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, సర్పంచ్‌లు కన్నారావు, నాగార్జున, సుబ్బలక్ష్మి, భద్రమ్మ, కన్వీనర్ రామలింగారెడ్డి, నాయకులు కృష్ణ, సత్యానారాయణ, సాయి, రాంప్రసాద్, బాయమ్మ, మురళి, వీరయ్య, విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీ రత్నం, కన్వీనర్ అప్పలరాజు, సర్పంచ్‌లు కామరాజు దొర, మరిడమ్మ, ఉప సర్పంచ్‌లు రాఘవరెడ్డి, రాంబాబు, బాబీ, రమణారెడ్డి, అప్పారావు, నాయకులు పావని, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రిప్రగడ నర్సింహారావు, జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, సొసైటీ చైర్మన్ రామారావు, జిల్లా పార్టీ కార్యదర్శి రేవతి, సర్పంచ్ రాంబాబు నాయకులు వెంకట్, శివబాబు, కుమార్, అప్పలరెడ్డి, సుకోనాయక్ తదితరులు న్నారు.

అడ్డతీగల: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు, ఏపీసీసీ కార్యదర్శి దంగేటి సత్తిబాబు, నాయకులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, కాంతం, వైస్ ఎంపీపీలు చంద్రరాణి, రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు గంగదుర్గ, నాయకులు అప్పారావు, జాన్‌బాబు, కుశరాజు, వీరబాబు, నాగేశ్వరరావు, శాంతకుమారి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సత్యనారాయణ , సర్పంచ్ రామారావు ,ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సభ్యుడు బాలు , కన్వీనర్ గోపాల్ ,వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శ్రీనివాస్, నాయకులు గంగులు , మురళి, సత్తిబాబు, వెంగళరావు, కాంతారావు, గౌతమ్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ పాయం రంగమ్మ, సర్పంచ్‌లు పార్వతి, అభిరామ్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ ఆవుల మరియాదస్, జిల్లా పార్టీ కార్యదర్శి కె.లక్ష్మి,మేరుకుల కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధర్, కన్వీనర్లు లక్ష్మి, ఎలిపి రమేష్, వీరబాబు, వీర్రాజు, జి.రమేష్, హరినాథ్, నాయకులు భరతమూర్తి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో కన్వీనర్లు నారాయణరావు, అప్పారావు, కనకరాజు, అబ్బాయిరెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు చిన్నమ్ములు, బాలురెడ్డి, రాజేశ్వరి. జిల్లా పార్టీ కమిటీ సభ్యుడు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీబాబు, వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్‌లు జాకోబు, ప్రేమలత, ఉప సర్పంచ్ వీరబాబు, నాయకుడు అనిల్‌ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


హుకుంపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


చింతపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ అనూషాదేవి, నేతలు


జి.మాడుగులలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి


ఇందుకూరుపేటలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పార్టీ శ్రేణులు


చింతూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు


గంగవరంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం


రాజవొమ్మంగిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ జ్యోతి


రేఖపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


కూనవరంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


పాల్లూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


గూడెం కొత్తవీధిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ కుమారి, నేతలు


వైఎస్సార్ చిత్ర పటం వద్ద నివాదాలు చేస్తున్న నాయకులు


కొయ్యూరులో రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రమేష్, నాయకులు


రంపచోడవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


రాజవొమ్మంగిలో మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు


చవితిదిబ్బలులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు


మారేడుమిల్లిలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

'ఆడుదాం ఆంధ్ర' విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో యాదగిరీశ్వరరావు

రాజవొమ్మంగి : మండల, గ్రామస్థాయిల్లో ప్రభుత్వం నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో యాదగిరీశ్వరావు చెప్పారు. స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని పాఠశాలల పీఈటీ, పీడీలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ప్రాధాన్యతను తెలియజేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. అక్టోబర్ 2 నుంచి 7 వరకు గ్రామ సచివాలయాల పరిధిలో, 10 నుంచి 15 వరకు మండల స్థాయిలో, 22 నుంచి 25 వరకు నియోజకవర్గ స్థాయిలో ఈ క్రీడలు జరుగుతాయన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు నగదు బహుమతి అందజేయనున్నట్టు చెప్పారు. 15 సంవత్సరాల వయస్సు నిండిన వారు ఈ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హులుగా పేర్కొన్నారు. సచివాలయాలను డిజిటల్ అసిస్టెంట్ ద్వారా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు జరుగుతాయన్నారు. ఎంఈఓ తాతబ్బాయిదొర పాల్గొన్నారు.

గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ


పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ సీతమ్మ, నేతలు

ముంచంగిపుట్టు: మండలంలోని సుజనకోట పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వం ద్వారా కొత్తగా ఆరుగురికి మంజూరైన పింఛన్లను ఎంపీపీ అరిసెల సీతమ్మ శనివారం పంపిణీ చేశారు. ఆమె మట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ కోసం లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగి నానా అవస్థలు పడేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం జగనన్న పాలనలో ఇంటి వద్దకే లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, నాయకులు తిరుపతి, పిత్‌బాష్ , వెల్ఫేర్ అసిస్టెంట్ కించయ్య, వలంటీర్లు ధనలక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో దుష్పరిణామాలు



మాట్లాడుతున్న ఎస్ఐ సంతోష్‌కుమార్ (ఇన్‌సెట్) కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

వై.రామవరం: బాల్య వివాహాలకు తావు ఇవ్వవద్దని ఎస్ఐ ఎం.సంతోష్‌కుమార్ విద్యార్థినులకు సూచించారు. సీఐ వై.రాంబాబు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పి.యర్రగొండ ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాల, యార్లగడ్డ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినిలకు బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ బాలిక మేజర్ అయ్యేదాక వివాహం చేసుకోకూడదన్నారు. బాల్యవివాహాలకు ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలు జరిగితే ఎమర్జెన్సీ నంబర్లకు సమాచారం అందజేయాలన్నారు. బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ర్యాగింగ్‌కు పాల్పడడం వంటివి జరిగితే వెంటనే ఎమర్జెన్సీ నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కిశోర బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. దిశ యాప్‌ను ఉపయోగించే విధానంపై శిక్షణ ఇచ్చారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఏ సమస్య ఉన్నా నిర్భయంగా తమకు తెలియజేయాలని విద్యార్థినిలకు సూచించారు. బాగా చదివి ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెరుగైన ర్యాంకులు సాధనపై సలహాలు సూచనలిచ్చారు. ఏకలవ్య ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ, హెచ్‌ఎం మద్దికొండ ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

జి.మాడుగుల: జీవో నెంబర్ 3ని పునరుద్ధరించాలని, నూరుశాతం ఉద్యోగాలు ఏజెన్సీలో గిరిజనులకే ఇవ్వాలని, బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని సీపీఎం మండల నాయకుడు సన్యాసిదొర తెలిపారు. గిరిజన ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ మండలంలో గెమ్మెలి సచివాలయ ఉద్యోగికి శనివారం ఆయన వినతిపత్రాన్ని అందజేశారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో సీపీఎం నాయకులు శనివారం ర్యాలీ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.సురేంద్ర మాట్లాడుతూ మండలంలోని 46 డిపోల పరిధిలో అర్హులందరికీ రేషన్ అందజేయాలని కోరారు. లక్ష్మీపురం సర్పంచ్ త్రినాథ్, నేతలు నారాయణ, శంకర్‌రావు, నర్సయ్య, లైకోన్ తదితరులు పాల్గొన్నారు.